క్లుప్తంగా

దేశ సంపద దోచిపెడుతున్నారు

కడప కోటిరెడ్డిసర్కిల్ : పదేళ్ల పాలనలో ప్రధాని మోడీ తన గుజరాతీ మిత్రులైన అంబానీ, అదానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ దస్తగిరి అన్నారు. స్థానిక ఎంఆర్ఎఫ్ కార్యాలయంలో విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ 2006లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలను మోడీ వక్రీకరిస్తున్నారన్నారు. ప్రస్తుత నరేంద్ర మోడీ వ్యాఖ్యలతో ముస్లింలకే కాదు.. హిందూ సమాజానికి కలిగే మేలు ఏమీ లేదని విమర్శించారు.

28న ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) పూర్వ విద్యార్థుల సమావేశం ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు కళాశాల అలుమ్నీ అసోసియేషన్ కార్యదర్శి కె.శివరాం, ఆచార్య పి.రాజశేఖరరెడ్డి తెలిపారు. ఆగస్టు 11, 12వ తేదీల్లో ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో చర్చించేందుకు ఈ నెల 28న నగరంలోని మానస ఇన్ హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల పరిశీలన

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను సక్రమంగా నిర్వహించాలని నగర పాలక కమిషనర్ జీఎస్ఎస్.ప్రవీణ్‌చంద్ అన్నారు. స్థానిక పుట్లంపల్లి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఉక్కాయపల్లి, వినాయకనగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ తయారైన కంపోస్టును, ప్యాకింగ్ చేసి, మైక్రో కంపోస్టు క్వాలిటీ పరీక్షలు చేయించాలన్నారు. ప్రతి రోజూ ఆరు టన్నులకు తగ్గకుండా తడి చెత్త స్వీకరించాలన్నారు. నగరంలో ఎక్కడా గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.డ్రై వేస్ట్ కలెక్షన్‌పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు


మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు అని ఆ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ అన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వైఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో ఆ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు ప్రీతం రెడ్డి, ప్రసాద్ గౌడ్, సల్లావుద్దీన్, మధు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఉన్నతికి కృషి

కడప కోటిరెడ్డిసర్కిల్ : చిన్నారుల ఉన్నతికి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని నగరానికి చెందిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప రాణి తెలిపారు. స్థానిక మారుతీ నగర్‌లోని లిటిల్ గోల్డెన్ బీస్ ప్రీ స్కూల్‌లో సోమవారం తొలి వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూపరాణి మాట్లాడుతూ చిన్నారుల లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే అడుగులు పడాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిచిన చిన్నారులకు అతిథులు మెమొంటోలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

జగనన్న చెప్పాడంటే.. అమలు చేస్తాడంతే


37వ డివిజన్ వక్కల పేటలో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా


8వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పాడంటే తప్పని సరిగా అమలు చేస్తాడని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్ బాషా అన్నారు.

కడప నగరంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటు అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌బి.అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు.

ఉప ముఖ్యమంత్రి ప్రచారం

కడప 26వ డివిజన్‌లోని మాసాపేట, 37వ డివిజన్‌లోని వక్కలపేటలో సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్ బాషా మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా ప్రజలకు చేరవేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2త్యాగరాజు, బసవరాజు, పి.జయచంద్రారెడ్డి, షఫీ, మియ్యా, రామ్మోహన్‌రెడ్డి, అహమ్మద్, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు అమలుచేయరు మేయర్ సురేష్‌బాబు

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, కడప మేయర్ కె.సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక 8, 25వ డివిజన్‌లలోని నమస్తే బోర్డు, శంకరాపురంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు హామీలిచ్చి అమలు చేయరని, ఆయన మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. నవరత్న పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.బాలక్రిష్ణారెడ్డి, కె. సూర్యనారాయణరావు, రాణాప్రతాప్, రామలక్ష్మణ్‌రెడ్డి, సీహెచ్.వినోద్, ఆర్‌వీ.రమణ, డా.శివానాయక్, సమరనాథరెడ్డి, పస్తం అంజి, శంకరాపురం సింధు, మునిశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కంచుపాటి బాబు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి కోరారు. స్థానిక 50వ డివిజన్‌లో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబుతో కలిసి సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా వైఎస్.అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కె.రాజశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు మద్దతుగా సతీమణుల ప్రచారం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డికి మద్దతుగా ఆయన సతీమణి వైఎస్.సమతారెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌బి.అంజద్‌బాషాకు మద్దతుగా ఆయన సతీమణి ఎస్‌బి.ఫాతిమా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక 27వ డివిజన్‌లోని గౌస్ నగర్‌లో వారు వైఎస్.అవినాష్‌రెడ్డి సోదరి వైఎస్.శ్వేతారెడ్డి, వైఎస్.చైతన్యరెడ్డి, వైఎస్.సునీతమ్మ, అరుణలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్రారెడ్డి, రెడ్డి ప్రసాద్, పస్తం అంజి, తులశమ్మ, రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.


50వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, మాసీమ బాబు


కడప నగరంలోని గౌస్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్.సమతారెడ్డి


గౌస్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి వైఎస్ శ్వేతారెడ్డి


గౌస్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజద్‌బాషా సతీమణి ఎస్‌బి.ఫాతిమా

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి



హాజరైన మాజీ సైనికులు, మాట్లాడుతున్న మేజర్ జనరల్ రాకేష్ మనోజ్

వైవీయూ : మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిఫెన్స్ తెలంగాణ, ఆంధ్ర జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ రాకేష్ మనోజ్ పేర్కొన్నారు. కడప నగరం ప్రకాష్ నగర్‌లోని మిలిటరీ హాస్పిటల్‌లో మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో మిలిటరీ హాస్పిటల్, క్యాంటీన్‌లకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షన్ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తామన్నారు. త్రివిధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా సేకరించిన నిధులను మాజీ సైనికులకు సక్రమంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ సైనికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఐ.రఘురామయ్య, మిలిటరీ హాస్పిటల్ నిర్వాహకులు లెఫ్టినెంట్ కల్నల్ మ్యాథ్యూ, జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి గోపాల్‌రెడ్డి, కోశాధికారి శేషారాంసింగ్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు భళా

- కడప మండల పరిధిలో 1847 మందికి 1509 మంది పాస్
- ఏడు పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత
- 162 మంది 500 వందలకు పైగా మార్కులు సాధించారు
- 982 మంది ఫస్ట్ క్లాస్‌లో పాస్

కడప ఎడ్యుకేషన్ : కడప మండల పరిధిలోని 27 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల పది విద్యార్థులు ఫలితాలు ఈ ఏడాది భళా అనిపించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం వెల్లడించారు. 27 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 1847 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇందులో 1509 మంది ఉత్తీర్ణత సాధించారు. 162 మంది 500కు పైగా మార్కులను సాధించారు.982 మంది ఫస్ట్‌క్లాస్, 256 మంది సెకండ్, 127 మంది థర్డ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు.

ఏడు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత..

కడప మండల పరిధిలోని ఏడు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో భాగంగా చిన్నచౌక్‌లోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాలలో 75 మందికి గానూ అందరూ ఫస్ట్‌క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. రామాంజనేయపురం ఏపీఆర్ఎస్ 36 మంది, డాక్టర్ వైఎస్సార్‌స్పోర్ట్స్ స్కూల్ 34 మంది, సాలేనాగయ్య ఉర్దూ హైస్కూల్‌లో 25 మంది, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్లో 20 మంది, బాలుర స్కూల్లో 7 మంది, అంధుల పాఠశాలలో నలుగురు పరీక్ష రాస్తే అందరూ ఉత్తీర్ణత సాధించారు

90 శాతం పైగా ఉత్తీర్ణత

మండలంలోని కాగితాలపేట ఉర్దూ హైస్కూల్లో 30 మందికిగానూ 29 మంది, నకాస్ ఉర్దూ హైస్కూల్లో 17 మందికి గానూ 16 మంది, నాగరాజుపేట మున్సిపల్ హైస్కూల్లో 75 మందికి 70 మంది, ఉర్దూ మెయిన్ హైస్కూల్లో 93 మందికి 86 మంది, చెమ్మియాపేట బాలికల హైస్కూల్లో 87 మందికి 79 మంది ఉత్తర్ణతను సాధించారు. 90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉర్దూ గర్ల్స్, చౌడేశ్వరి, గాంధీనగర్, ముత్తరాసుపల్లె, ఎస్టీ జోసెఫ్ హైస్కూల్లో 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

ఫలితాలు సంతృప్తిగా ఉన్నాయి..

పదో తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆ దేశాలను అనుసరించి ఎప్పటికప్పుడు హెచ్ఎంలకు, ఉపాధ్యాయులకు సలహాలు ఇవ్వడంతోపాటు ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణతను సాధించాం.

- పాలెం నారాయణ, మండల విద్యాశాఖ అధికారి, కడప

స్వచ్ఛందంగా వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలతో వలంటీర్లు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నారు. స్థానిక 48 డివిజన్ రామరాజుపల్లి సచివాలయం వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా తమ రాజీనామాలు అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వైఎస్.జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా చేరడానికి సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న తమపై గతంలో ప్రతిపక్షాలు విషం చిమ్మారన్నారు. చివరకు పింఛన్ కూడాపంపిణీ చేయకుండా అడ్డుకున్నారన్నారు. అందువల్లే మనస్తాపంతో రాజీనామా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, డివిజన్ ఇంచార్జ్ బంగారు నాగయ్య యాదవ్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, కె.క్రిష్ణ, యస్.సుమన్, పి.రవితేజ, సుధాకర్, శివచంద్ర, వీర ప్రసాద్, ఈశ్వరమ్మ, విజిత పాల్గొన్నారు.

ఫలవంతమైన బోధన అవసరం

వైవీయూ : శిక్షణలో నేర్చుకున్న మెలుకువలు, బోధనా విధానాలను అధ్యాపకులు తరగతి గదిలో వినియోగించి ఫలవంతమైన బోధన సాగించడం అవసరమని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈ నెల 16న ప్రారంభమైన గణిత శాస్త్ర అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో అధ్యాపకులు ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, కోర్సు కో ఆర్డినేటర్ డా. జి.వెంకట సుబ్బయ్య, గురివిరెడ్డి, లలిత, సారథి, మంజుల, అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే విజయం సాధించవచ్చు


యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ విజేతలను సన్మానిస్తున్న ఏఎస్పీ సుధాకర్ తదితరులు

కడప రూరల్ : ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రమణ అధ్యక్షతన స్థానిక యూటీఎఫ్ భవన్‌లో సోమవారం యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ విజేతలకు సన్మాన సభ నిర్వహించారు. 526వ ర్యాంక్ సాధించిన కన్నెబోయిన శ్రీనివాసులు, 580వ ర్యాంక్ సాధించిన మద్రిపాటి నాగభరత్, 810వ ర్యాంకు పొందిన వి.ధనుంజయకుమార్‌లను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథి ఏఎస్పీ లోసారి సుధాకర్ విజేతలను అభినందించి మాట్లాడుతూ పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని అన్నారు. సివిల్ సర్వీసెస్ విజేతలు మద్రిపాటి నాగభరత్, కన్నెబోయిన శ్రీనివాసులు, ధనుంజయ కుమార్‌లు మాట్లాడుతూ తమకు వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకొని ప్రజల మన్ననలు పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, రాజశేఖర్, సెక్రటరీ ఎ.అనిల్‌కుమార్, ట్రెజరర్ బాలరాజశేఖర్, ప్రొఫెసర్ వినోదిని, మెర్సీ, దాము గంగయ్, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థుల మార్కుల ప్రభంజనం

కడప నగరంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. కొన్ని పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి విజయ కేతనం ఎగురవేశారు. 500కు పైగా మార్కులు సాధించి భళా అనిపించారు.

- రాష్ట్ర స్థాయి ర్యాంకులు కైవసం
- 597 మార్కులతో సఫియా అగ్రస్థానం


సఫియాను సన్మానిస్తున్న డీజీఎం రామ్మోహన్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్ : కడప నగరం రాజారెడ్డివీధిలోని నారాయణ ఇ-టెక్నో హైస్కూల్ విద్యార్థిని ఎస్ సఫియా 597 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం సాధించినట్లు నారాయణ విద్యా సంస్థల కడప జిల్లా ఏజీఎం బి. చెన్నకేశవ రాజు తెలిపారు. డీజీఎం రామమోహన్ రెడ్డి, డీన్ చంద్రకిశోర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

శ్రీచైతన్యలో వందశాతం..

శ్రీచైతన్య విద్యా సంస్థల నుంచి 2201 మంది పరీక్షలకు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. తమ విద్యార్థులు 597, 596, 595, 594, 593 మార్కులు సాధించినట్లు ఏజీఎం ఎం.రమణయ్య తెలిపారు. 1560 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు తెలిపారు. శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ సీమా, నాగేంద్ర వారిని అభినందించారు.


విద్యార్థులతో పాఠశాల ఏజీఎం రమణయ్య, సిబ్బంది

నాగార్జున మోడల్ స్కూల్ విజయభేరి


నిఖిల్ 592


దీపిక 592


అఫ్రా ఐమాన్ 591

కడప నగరంలోని నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ ఎం శ్రీదేవి తెలిపారు. తమపాఠశాల విద్యార్థిని ఎస్.సహన 593, టి.వెంకటదీపిక 592, ఎస్.నిఖిల్ 592, ఎస్.అఫ్రా ఐమన్ 591, బి.ప్రజ్ఞ 591, జి.గీతికానందన 590 మార్కులు సాధించినట్లు తెలిపారు. 326 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

బాలవికాస్ హైస్కూల్

యర్రముక్కపల్లెలోని బాల వికాస్ హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల డైరెక్టర్ బి.గంగయ్య, కరస్పాండెంట్ సుబ్బరాయుడు తెలిపారు. 155 మంది పరీక్షలకు హాజరుకాగా 151 మంది విద్యార్థులు ప్రథమశ్రేణిలోను, ఒకరు ద్వితీయశ్రేణి, ముగ్గురు తృతీయశ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 128 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.



విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్

సాయిబాబా హైస్కూల్


విద్యార్థులతో సీఈఓ సుధీర్‌కుమార్‌రెడ్డి

అక్కాయపల్లెలోని సాయిబాబా హైస్కూల్ విద్యార్థి ఎస్. మహమ్మద్ సిద్ధిక్ 593 మార్కులు, ఎం. వెంకటసాయియశ్వంత్ 592 మార్కులు, పి. గీత 591 మార్కులు, కె. ప్రణయ్‌భాస్కర్‌రెడ్డి 591 మార్కులు సాధించినట్లు పాఠశాల వైస్ చైర్మన్ ఎం.వి.సాయిసుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 61మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

పవన్ హైస్కూల్


విద్యార్థులతో కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

అక్కాయపల్లెలోని పవన్ హైస్కూల్ విద్యార్థులు కె. దీపక్‌కుమార్‌రెడ్డి 589 మార్కులు, ఎస్.నవ్యశ్రీ 582, అబ్దుల్ అజీజ్ 580 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి తెలిపారు.60 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

సాయివిజ్ఞాన్ హైస్కూల్


తన్మయి సలక్ష్ 586


దర్శిని 581

వివేకానందనగర్‌లోని సాయి విజ్ఞాన్ హైస్కూల్‌లో 586 మార్కులతో తన్మయి సలక్ష్ టాపర్‌గా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు మైథిలీభూపతి, డైరెక్టర్ భూపతిరాయల్ తెలిపారు. టి.దర్శిని 581, సత్యగిరీష్ 581, సాయినిహాల్ 581, అభినయ 576 మార్కులు సాధించినట్లు తెలిపారు. 80 శాతం మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

నాగార్జున హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ..


అనుస్వరూప 581


క్రిష్ణచైతన్య యాదవ్ 579

మారుతీనగర్‌లోని నాగార్జున ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థి బి. కృష్ణచైతన్య యాదవ్ 579 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ శివతులసమ్మ తెలిపారు. అదే విధంగా 576 మార్కులతో లక్ష్మీధర్మతేజ, 575 మార్కులతో జోసఫ్ సుశీల్, 574 మార్కులతో సీమకౌసర్‌ఖానమ్, 572 మార్కులతో దమరేశ్ నిలిచినట్లు తెలిపారు.

శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ..

శాంతినికేతన్ విద్యార్థులు ఎ.వి.యతీశ్వర్ 578 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎలియాస్‌రెడ్డి తెలిపారు. మునిసాయి స్నేహ 572, చరణ్‌తేజ 556, శాంతి 554 మార్కులు సాధించినట్లు తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.


జతేశ్వర్ 581


మునిసాయి స్నేహ 572

సిద్ధార్థ హైస్కూల్..


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ లక్షుమయ్య

మోచంపేటలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థి సదా కౌసర్ 570 మార్కులు, అఫ్రీన్ 568 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మయ్య తెలిపారు. 17 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

పీస్ హైస్కూల్


విద్యార్థులతో పీస్ స్కూల్ కరస్పాండెంట్ గౌస్‌పీర్

కడప నగరం మరియాపురంలోని పీస్ హైస్కూల్ విద్యార్థులు ఎస్. ఇస్మాయిల్ 560, ఆలియా 553, జువేరియా 547, నూరఖానం 547 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గౌస్‌పీర్ తెలిపారు. 10 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

సాయికృష్ణ స్కూల్ ప్రభంజనం..


శ్రావణ్‌రెడ్డి, 584

కడప నగరం ఎన్‌జీవో కాలనీలోని సాయికృష్ణ ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో 84 మంది పది పరీక్షలు రాయగా 84 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో శ్రావణ్ కుమార్ 584 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు, 53 మంది 500 పైగా మార్కులను సాధించినట్లు కరస్పాండెంట్ సుశీల, ఆదినారాయణరెడ్డిలు తెలిపారు.

న్యూహోరైజన్ హైస్కూల్


తాణ్యరెడ్డి 585


హర్షిత 580

కడప నగరం చిలకలబావి సమీపంలోని న్యూహోరైజన్ హైస్కూల్ విద్యార్థిని కె.తాన్యారెడ్డి 585 మార్కులు, కె.హర్షిత 580 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి తెలిపారు. వీరితోపాటు పలువురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

'పది'లో విద్యార్థుల ప్రతిభ

కడప కల్చరల్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కడప నగరానికి చెందిన నజీముల్ అమీన్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల విద్యార్థి సన 526 మార్కులతో టాపర్‌గా నిలువగా, పి.హబీబా ఖానమ్ 525, సయ్యద్ ఫర్హీన్ 523 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. మరో ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి భళా అనిపించారు. పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణం సాధించారు.